RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 337 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ సోమవారం, డిసెంబర్ 01, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :337 Rangareddy Editor: Ganji Venkatesh Monday, December 01, 2025 Pages:8 Price: 3/-



## చెంగిచెర్లలో కోడిపందాలు

- 15 మంది పందెం రాయుళ్ల అరెస్ట్
- పందెం కోళ్ళు, సెల్ ఫోన్లో, 18 వేల నగదు స్వాధీనం

**మేడిపల్లి, నవంబర్ 30, పద్మక్రాంతి:**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి దగ్గరలో గల నిర్మానుష ప్రాంతంలో కొందరు వ్యక్తులు కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం మేరకు మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి ఆదేశానుసారం ఎస్సై శీను, హెడ్ కానిస్టేబుల్ రాము, తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని కోడి పందాలు నిర్వహిస్తున్న 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి నుండి 2 పందెం కోళ్ళు, 2 కత్తులు, మొబైల్ ఫోన్లు, 18 వేల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

# అంబేద్కర్, పూలే జీవితాలు నేటి యువతకు స్ఫూర్తి

- బోడుప్పల్లో 354వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- రాజకీయ రంగంలో యువత రాణించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం యువకులు పోటీ చేయాలి
- - అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

**మేడిపల్లి, నవంబర్ 30, పద్మక్రాంతి:**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 354వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్త చిట్టి గౌడ్, బజార్ కిరణ్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అదేవిధంగా సంఘసేవకుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే కు నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు



పూలే జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అన్ని రంగాలలో రాణిస్తున్న యువత రాజకీయ రంగంలో కూడా ప్రవేశించి భావిభారత నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత, బహుజన యువకులు అధిక సంఖ్యలో పోటీ చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సెక్రెటరీ ఇటుకల రవీందర్, భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు సాయి బండారి, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, యేసు రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం..

- డిసెంబర్ 3న జర్నలిస్టుల మహాధర్నాకు తరలి రావాలి
- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్ పిలుపు




**యాదాద్రి భువనగిరి, నవంబరు 30 (పద్మక్రాంతి) :**

ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్ లు ఆరోపించారు. ఐజేయు యూనియన్ జిల్లా సమావేశం ఆదివారం భువనగిరిలో నిర్వహించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు- పరిష్కారం పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులు స్వరాష్ట్రంలో పాలకుల వివక్షకు గురవుతున్నారని , ఉమ్మడి రాష్ట్రంలో అందిన భీమా నేడు ఆదుకోవడం లేదన్నారు. అక్రిడేషన్ కార్డు, ఆరోగ్య భీమా పథకం, అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు తదితర డిమాండ్లతో డిసెంబర్ 3న హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార పౌర సంభందాల కమిషనర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహా ధర్నాలో జిల్లా జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మీడియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మడికొండ మల్లేశం, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శిలు పి లక్ష్మీనారాయణ చారి, చరణ్, ఎం చెన్నయ్య, జి శ్రీధర్, నల్ల వేణు, ఎండి జమాల్, ముద్ర శివ, శంకర్, దిలీప్, బుగ్గ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**రామకృష్ణాపూర్ నవంబర్ 30 (పద్మక్రాంతి):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మిక శాఖ మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన రఘునాథ్ రెడ్డికి పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థ గత పరంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం వివేక్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, ఐఎన్టియుసి రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పల్లె దినేష్, కట్ల రమేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, ఎన్ ఎస్ యు ఐ రామ్ సాయి, రామకృష్ణ, కురుమ సురేందర్, లాడెన్, కనకరాజు, కళ్యాణ్, ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, పనాసరాజు, బైర మల్లేష్, నాగేష్, సంఘ రవి, మహిళా నాయకురాలు పుష్ప, సృజన, రాజేశ్వరి, సునీత, శారద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల రెడ్డి సంఘం

# నూతన కమిటీ ఏకగ్రీవం





**మేడిపల్లి, నవంబర్ 30, పద్మక్రాంతి:**

చెంగిచర్ల రెడ్డి సంఘము నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. రెడ్డి సంఘం చెంగిచర్ల ఆడక్ కమిటీ మోతే రఘు తిరుపతిరెడ్డి, చిర్ర శ్రీధర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన రెడ్డి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులు బొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శశిధర్ రెడ్డి, అధ్యక్షులు బండం వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ మోహన్ రెడ్డి, ఆర్ రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, కోశాధికారి రఘుపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ రంగా బ్రహ్మన్న గౌడ్ తదితరులు పాల్గొని నూతన కమిటీని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం చెంగిచెర్ల కమిటీ సభ్యులు, రెడ్డి సంఘం కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో అక్రమ నిర్మాణాల జోరు! అభివృద్ధిలో బేజారు!

- డిసెంబర్ 03 తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు "ధర్నా"
- ధర్నా నిరసన ధర్నాకు పిలుపునిచ్చిన బోడుప్పల్ ఫెడరేషన్

**మేడిపల్లి, నవంబర్30, పద్మక్రాంతి:**




బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజు-రోజుకు అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. మాజీ ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో అధికారుల అండదండలతో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జరగడంతో లక్షలాది రూపాయల కార్పొరేషన్ ఆదాయానికి గండిపడి బోడుప్పల్ అభివృద్ధి కుంటుపడుతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా బోడుప్పల్ ప్రజల సంక్షేమం కోసం, అనేక సమస్యలపై పోరాడుతుందని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధి చెందాల్సిన బోడుప్పల్ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడంలో దూసుకుపోతుంది. అక్రమ నిర్మాణాలపై ప్రజల నుండి బాడీగా ఫిర్యాదుల అందాయని, అక్రమ నిర్మాణాలపై గతంలోని మున్సిపల్ కమిషనర్ కు ఫెడరేషన్ వినతిపత్రం ఇచ్చి చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ, అధికారుల్లో ఎలాంటి చలనం లేదు, అక్రమ నిర్మాణాలపై చర్యలు అసలే లేవు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి, కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచి, బోడుప్పల్ను అభివృద్ధి పరచాలని లక్ష్యంతో బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాముల ఆధ్వర్యంలో డిసెంబర్ 03 బుధవారం, ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం ముందు 'ధర్నా' నిర్వహిస్తున్నామని వివిధ కాలనీల ప్రజలు, ఫెడరేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ కొండ ఐలయ్య యాదవ్ కార్యవర్గ సభ్యులు బి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు

# తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు

- పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ

**ఉప్పల్, నవంబర్ 30, పద్మక్రాంతి:**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్ నియమించబడిన సందర్భంగా పలువురు ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు వజ్రేష్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందే దిశగా వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో ప్రతి ఒక్కరు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రాజేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, గండు భాస్కర్ రెడ్డి, సిహెచ్ వెంకట్ రెడ్డి, రత్నం, కరుణాకర్ రెడ్డి, సతీష్, విజయ్, బుచ్చి రెడ్డి, సత్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి వివేక్ జన్మదిన సందర్భంగా

# మెగా రక్తదాన శిబిరం



**మంచిర్యాల నవంబర్ 30 (పద్మక్రాంతి):**



కార్మికశాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ నాయకులు గోపతి భానేష్, రహీం బ్లడ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం గోపతి భానేష్, రహీం మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారని అన్నారు. ఆ రక్తం తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, గర్భిణీ స్త్రీలకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల శ్రీనివాస్, మల్లేష్, గోలి శ్రీనివాస్, నాగరాజు, గడికొప్పుల తిరుపతి, మహేష్, శివ పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చేసిన ఐ ఆర్ సి ఎస్ బ్లడ్ బ్యాంకు, టెక్నీషియన్లకు, రహీం బ్లడ్ ఆర్గనైజర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.